Sagar BoreWells
Pro. Mallavarapu Rameshbabu
Mangalagiri
7981075683, 9652246869

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

'2,640 గెలిచాం.. కాదని నిరూపించండి'
- సజ్జల రామకృష్ణారెడ్డి
2 లో

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 స్థాపితం:2015 RNI: APTEL/2015/66622

అమరావతి(Amaravati) సంపుటి(Vol):6 సంచిక(Issue):13 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 15-ఆదివారం21, ఫిబ్రవరి 2021

అమరావతి ప్రాంత అభివృద్ధి

- కరకట్ట 4 లైన్ రోడ్ త్వరగా పూర్తిచేయాలి
- అమరావతి ప్రాంత అభివృద్ధికి ఈ రోడ్డు కీలకం
- అసంపూర్తి నిర్మాణాలు, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయండి
- ఉన్నతాధికారులకు సీఎం వైయస్ జగన్ ఆదేశం
- ఏఎంఆర్‌డీఏ అభివృద్ధిపై సీఎం సమీక్ష

రాజధాని వార్తలు, తాడేపల్లి: అమరావతి ప్రాంత అభివృద్ధికి ఆ రోడ్డే కీలకమని, కరకట్ట 4 లైన్ల రోడ్డును వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏఎంఆర్‌డీఏ) అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం వైయస్ జగన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశానికి పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎం ప్రధాన సలహాదారు నీలం సాహ్ని, సీసీఎల్‌ఏ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, ఏఎంఆర్‌డీఏ కమిషనర్ పి లక్ష్మీ నరసింహం, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కరకట్ట రోడ్డును 4 లైన్లుగా విస్తరించే ప్రతిపాదనపై అధికారులు సీఎం వైయస్ జగన్‌కు వివరాలు అందించారు. రోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ.150 కోట్లు

అవుతుందని అంచనా రూపొందించినట్లు తెలిపారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఈ రోడ్డు నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఈ రోడ్డు కీలకంగా మారుతుందన్నారు. కరకట్ట రోడ్డును ఆనుకొని ఉన్న రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మెయిన్‌రోడ్డుకు అనుసంధానం చేసే పనులు కూడా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అదే విధంగా హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.

అమరావతి ప్రాజెక్టుల్లో కదలిక?

రాష్ట్రంలో మూడు రాజధానుల ఏర్పాటును నిరసిస్తూ 400 రోజులకు పైగా సాగుతోన్న అమరావతిపై జగన్ సర్కార్.. కీలక నిర్ణయాలను తీసుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. అమరావతి ప్రాంత పరిధిలో స్తంభించిపోయిన ప్రాజెక్టులు, భవనాల నిర్మాణాల భవిష్యత్‌ను నిర్ధారించబోతోంది. భవన నిర్మాణాలను కొనసాగించాలా? లేదా? అనే విషయంపై తేల్చేయబోతోంది. దీన్ని ఖరారు చేయడానికి ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా వేర్వేరు శాఖలకు చెందిన తొమ్మిదిమంది ఉన్నతాధికారులను ఇందులో సభ్యులుగా చేర్చింది. దీనికి సంబంధించిన జీవోను జారీ చేసింది. ఈ జీవోలో.. అమరావతిని శాసన రాజధానిగా గుర్తించడం ఆసక్తికరంగా మారింది.

సీఎస్ అధ్యక్షతన..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో భూ పరిపాలన శాఖ కార్యదర్శి సాధారణ పరిపాలన శాఖ, మున్సిపాలిటీలు, పట్టణాభివృద్ధి, ఆర్థిక మంత్రిత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, న్యాయ శాఖ కార్యదర్శి, అమరావతి మెట్రో రీజియన్ అభివృద్ధి అథారిటీ (ఏఎంఆర్‌డీఏ) కమిషనర్ సభ్యులుగా ఉన్నారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి కమిటీ సమన్వయకుడిగా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారును ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించారు. అమరావతి ప్రాంత పరిధిలోని భవనాల పరిశీలన, వాటి యథార్థ స్థితిగతులు ఇతర వివరాలపై అధ్యయనం చేసి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదికను అందజేయాల్సి ఉంటుంది.

శ్రీలక్ష్మి కీలకంగా

ఈ కమిటీలో మున్సిపాలిటీల వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి.. కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఏఎంఆర్‌డీఏ సహా.. అమరావతి మెట్రో పాలిటన వ్యవహారాల ఆమె శాఖ పరిధిలోకే వస్తాయి.

మిగతా 2 లో

19న అంతర్వేదికి సీఎం జగన్

- స్వామివారి సన్నిధిలో మంత్రి వెలంపల్లి శ్రీనివాస్
- దేవదాయ మంత్రి వెలంపల్లి వెల్లడి

రాజధాని వార్తలు, డెస్క్: సఖినేటిపల్లి: రథసప్తమి పర్వదినాన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19వ తేదీన తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలోని శ్రీలక్ష్మీ నృసింహస్వామి దర్శనార్థం రానున్నారని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం అంతర్వేదిలో సిద్ధమైన కొత్తరథాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. రథసప్తమి రోజున భక్తుల ద్వారా రథాన్ని బయటకు తీసే అవకాశం ఉందని, ఈ తరుణంలో అంతర్వేదికి రావాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కోరగా అంగీకరించారని చెప్పారు.

రథం దగ్ధమైన ఘటనపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేసిన తరుణంలో భక్తుల మనోభావాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ ఎంక్వైరీకి ఆదేశించిందన్నారు. అయితే, సీబీఐ దీనిపై ఎటువంటి చర్య తీసుకోకపోవడం, పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రథానికి సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మూడో రోజును పూర్ణాహుతి చేసి, అన్నిరకాల పూజలు చేయిస్తామని చెప్పారు. దీనికి శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి విచ్చేస్తున్నారన్నారు.

నాలుగు సవాళ్ల తో నాలుగో సింహం విధులు

- ఎన్నికలు, వ్యాక్సిన్ భద్రత, ఆలయాల బందోబస్తు, శాంతి భద్రతల విధుల్లో బిజీగా పోలీసులు
- ప్రజా శ్రేయస్సు కోసం వ్యాక్సిన్‌ను కూడా వాయిదా వేసుకున్న సిబ్బంది
- సమర్థవంతంగా సేవలందిస్తూ శభాష్ అనిపించుకుంటున్న వైనం

రాజధాని వార్తలు, అమరావతి:: పోలీస్ శాఖ ఇప్పుడు నాలుగు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఆలయాలకు బందోబస్తు, వ్యాక్సిన్ భద్రత, రోజువారీ శాంతిభద్రతల నిర్వహణ.. ఇలా అన్నింటినీ ఒకేసారి సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతోంది. ప్రధానంగా రాష్ట్రంలో పథకం ప్రకారం జరిగిన దేవుడి విగ్రహాల ధ్వంసం కేసుల చిక్కుముడులను చాకచక్యంగా విప్పి శభాష్ అనిపించుకున్నారు.

సున్నితమైన మతపరమైన అంశాల ద్వారా అలజడులు

మిగతా 2 లో

అంతర్వేదిలో నూతన రథం సంప్రోక్షణకు హాజరైన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి

వి.ఐ.టి.-ఏ.పి విశ్వవిద్యాలయం స్కూల్ అఫ్ లా - సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ అవగాహనా ఒప్పందం

రాజధాని వార్తలు, అమరావతి: వి.ఐ.టి-ఎ.పి స్కూల్ ఆఫ్ లా (VSL), వి.ఐ.టి ఎ.పి విశ్వవిద్యాలయం - సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ (CHSS) ల మధ్య అవగాహనా ఒప్పందం (MoU) సంతకం కార్యక్రమం వి.ఐ.టి-ఎ.పి. విశ్వ విద్యాలయంలో ది.09.02.2021 న జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రైల్వే) (ఆంధ్రప్రదేశ్ కేడర్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథి సిహెచ్. ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ "ఈ రోజు విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ లా (VSL), విఐటి-ఎపి విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ (CHSS) మధ్య చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా నిలుస్తుందని తెలియచేసారు. ఈ రెండు సంస్థలు దేశ భద్రతకై కట్టుబడి, ఉమ్మడి విలువలను, ఆలోచనలను పరస్పరం పంచుకొని దేశ భద్రతలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవటానికి తమవంతు కృషి చేస్తాయని ఆశిస్తున్నట్లు తెలియచేసారు.

ఈ రోజు మనం సైబర్ భద్రత, ఆరోగ్య భద్రత, తీర ప్రాంత భద్రత , ఎక్కువగా అంతర్గత భద్రత లలో పెరుగుతున్న ముప్పును చూస్తున్నాము. ఈ ముప్పును ఎదుర్కోవాలంటే స్పష్టమైన విధానం, చట్టపరమైన అంశాలతో వ్యవహరించాలి. స్పష్టమైన విధానం, చట్టపరమైన మార్గదర్శకాలు లేకుండా ముప్పు నుండి దేశ ప్రజలకు రక్షణ కల్పించడం కష్టం. ఈ సవాళ్లను స్పష్టంగా మరియు కేంద్రీకృత పద్ధతిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని వి.ఐ.టి-ఎ.పి విశ్వవిద్యాలయం, సిహెచ్ఎస్ఎస్ లకు సూచించారు.

వి.ఐ.టి-ఎ.పి విశ్వవిద్యాలయం ఈ దేశంలోని అత్యుత్తమ విద్యా సంస్థలలో ఒకటి, పెరుగుతున్న భద్రతా ముప్పు కారణంగా ఎదురయ్యే వివిధ సవాళ్లను ఎదుర్కోవడంలో విధాన, చట్ట రూపకర్తలకు మార్గనిర్దేశం చేయగల సామర్థ్యం ఉందని ప్రశంసించారు. పెరుగుతున్న భద్రతా సవాళ్ళకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలలో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహించడంలో CHSS దాదాపు 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉంది.

వి.ఐ.టి-ఎ.పి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డా. ఎస్. వి. కోటా రెడ్డి మాట్లాడుతూ విద్య యొక్క సాధికారత, ప్రోత్సాహానికి విశ్వవిద్యాలయం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని న్యాయ విద్యార్థులు, అధ్యాపకులకు సూచించారు. సైబర్ సెక్యూరిటీ అండ్ లా విభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయటానికి విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. సమాజానికి మెరుగైన పరిష్కారాలను అందించడానికి ఈ కేంద్రం సమగ్రంగా పని చేస్తుంది ఆయన తెలియజేశారు.

వి.ఐ.టి-ఎ.పి. స్కూల్ ఆఫ్ లా (VSL), వి.ఐ.టి-ఎ.పి యూనివర్శిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నందుకు సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ (CHSS) వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రమేష్ బాబు కన్నెగంటి అందరికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ శిక్షణా కార్యక్రమాలు, విద్యా పరిశోధన కార్యకలాపాలలో రెండు సంస్థల కలిసి పనిచేస్తాయని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో వి.ఐ.టి-ఎ.పి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. సిఎల్వి శివకుమార్, డీన్ వి.ఐ.టి-ఎపి స్కూల్ ఆఫ్ లా, డా. బెనార్జీ చక్కా, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

Reachout to 1Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

విదేశీ విద్యకు - స్కాలర్షిప్పు !?

రాజధాని వార్తలు డెస్క్: ఇంకా వార్డు వలంటీర్ల ఫై పట్టు సాధించలేదు. గ్రామా వాలెంటీర్లపై ఇంకా దాదాపు 30 శాతం మందిపై ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేయలేకపోవట్లేదని తెలుస్తోంది. రైస్ కార్డులను అనర్హులు కూడా పొందటంతో రాష్ట్రంలో కోటిన్నర రైస్ కార్డుదారులుండటం గమనించాలి. సరిగ్గా ప్రక్షాళన చేసి నిజంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించాలి. వారికందవలసిన పథకాల తోనే వారి అభ్యున్నతి. ఇప్పటికి అనేక గ్రామాలలో మోతుబరి రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం రైస్ కార్డు లబ్ధిదారులుగా చలామణి అవుతూ స్థానిక వాలంటీర్, మండల అధికారులను బురిడీ కొట్టించి లేక వారిని మేనేజ్ చేసి పేదలకు అందవలసిన ఫలాలను కాజేస్తున్నారు.

అలాగే విదేశీ విద్యకు ఇస్తున్న స్కాలర్షిప్పులను సైతం పేదలకు కాకుండా ఉన్నత వర్గాలు , వ్యాపారస్తులు, ఉద్యోగులు, సమాజంలోని ధనికవర్గం కూడా ఉచితంగా స్కాలర్షిప్పులను పొందాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. దాదాపు 7 లక్షలకు పైగా వచ్చిన దరఖాస్తులలో దాదాపు 2 లక్షలు మాత్రమై నిజమైన లబ్ధిదారులని సదరు అధికారుల అంచనా !? దీనిపై త్వరలో ప్రభుత్వం వివరణ ఇచ్చి, ఒక ప్రణాళిక ప్రకటిస్తే అర్హులైన అభ్యర్థులు విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకునే వీలుంటుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఊరట లభిస్తుంది.

ఏపీ-రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఇలా..

13-02-2021, సాయంత్రం 9 గంటల వరకు ఫలితాలు ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా వెలువడుతున్నాయి. శనివారం మధ్యాహ్నం గం. 3.30వరకూ పోలింగ్ జరగ్గా, నాలుగు గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమైంది. రెండో దశలో 539 చోట్ల సర్పంచి పదవులు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే.

దాంతో రెండో విడతలో 2,786 పంచాయతీలు, 20,817 వార్డులకు పోలింగ్ జరిగింది. ఇప్పటివరకూ ఓవరాల్‌గా **వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 1141 మంది విజయం సాధించగా,** టీడీపీ మద్దతు దారులు 50 చోట్ల గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు 2, ఇతరులు 7 చోట్ల గెలుపొందారు. రెండో విడతలో మొత్తంగా 3,328 పంచాయతీ ఎన్నికల ఫలితాల వివరాలు ప్రస్తుతానికి ఇలా..

శ్రీకాకుళం: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 44, టీడీపీ మద్దతు దారులు 0, బీజేపీ మద్దతుదారులు 0,ఇతరులు 0

విశాఖ: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 34 , టీడీపీ మద్దతు దారులు0, బీజేపీ మద్దతు దారులు0, ఇతరులు 0

తూర్పుగోదావరి: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 27 , టీడీపీ మద్దతు దారులు 2, బీజేపీ మద్దతు దారులు 0, ఇతరులు 0

కృష్ణా: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 39 , టీడీపీ మద్దతు దారులు 4, బీజేపీ మద్దతు దారులు 0, ఇతరులు 1

గుంటూరు: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 76 , టీడీపీ మద్దతు దారులు 7, బీజేపీ మద్దతు దారులు0, ఇతరులు 0

ప్రకాశం: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 98 ,టీడీపీ మద్దతు దారులు 4, బీజేపీ మద్దతు దారులు0, ఇతరులు 0

నెల్లూరు: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 47, టీడీపీ మద్దతు దారులు 2, బీజేపీ మద్దతు దారులు0, ఇతరులు 0

చిత్తూరు: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 75 , టీడీపీ మద్దతు దారులు 0, బీజేపీ మద్దతు దారులు1 ఇతరులు 0

అనంతపురం:వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 22 , టీడీపీ మద్దతు దారులు 1, బీజేపీ మద్దతు దారులు 0, ఇతరులు 0

కర్నూలు: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 51 , టీడీపీ మద్దతు దారులు 6, బీజేపీ మద్దతు దారులు0, ఇతరులు 0

కడప: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 37 , టీడీపీ మద్దతు దారులు 2, బీజేపీ మద్దతు దారులు 0, ఇతరులు 2

పశ్చిమగోదావరి: వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 20 , టీడీపీ మద్దతు దారులు 1, బీజేపీ మద్దతుదారులు0 ,ఇతరులు 0

విజయనగరం:వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు 87 , టీడీపీ మద్దతు దారులు 3, బీజేపీ మద్దతుదారులు 0,ఇతరులు 3

ఏపీ పంచాయతీ ఎన్నికలు

మొదటి దశ ఫలితాలు

YSRCP: **2662,** TDP: **489,** OTH: **86**

3 లో

రాజధాని వార్తలు
కలం

ఉన్నత విద్య

ఉన్నత విద్య అందించటానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలు మంచివి. ముఖ్యంగా ప్రైవేట్ వర్సిటీలలో 35 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలో భర్తీ చేయటం స్వాగతించదగినదే. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేట్ వర్సిటీ లలో చేరటానికి ఇదొక గొప్ప అవకాశం. ప్రణాళికా బద్ధంగా చదువుకుని ఉన్నత విద్య అందుకోవడంలో ఆంధ్ర విద్యార్థులు ముందంజ వేస్తారని ఆశిద్దాం. ప్రభుతం ప్రచార సాధనాల ద్వారా విస్తృత ప్రచారం చేసి ఉన్నత విద్యకున్న అవకాశాలను విద్యార్థులకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలి.

స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని ప్రజలందరికీ ముఖ్యంగా బడుగు బలహీన వర్గ విద్యార్థులకు తోడ్పాటు అందించి వారిని ఉన్నత విద్య వైపు పయనించేలా తమ కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలి.అలాగే ప్రైవేటు వర్సిటీలు కూడా తమవంతు పాత్ర వహించి ప్రభత్వానికి సహకరించి కేవలం ధనిక వర్గాలే కాకుండా పేద విద్యార్థులకు కూడా తమ విశ్వ విద్యాలయంలలో గల అవకాశాలు అందించేలా చర్యలు చేపట్టాలి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా ప్రజలకు పేద, బడుగు, మైనారిటీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు రూపొందించి వారికీ తెలియచేస్తే వారి అభ్యున్నతికి సహకరించి ఉన్నత విద్యను వారికీ అందించిన వారవుతారు. ప్రభుత్వం కూడా ఉపకారవేతనాలు సమయానికి అందించి ఉన్నత విద్య చదివే విద్యార్థులను ప్రోత్సాహించాలి. ఇటీవలే ఉపకారవేతనం అందలేదని ఒక విద్యార్థి మరణించిందని వార్తల్లొచ్చాయి. ఇలాంటి ఘటనలు మరల జరుగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలి.

అలాగే విదేశీ విద్యకు ఇస్తున్న స్కాలర్షిప్పులను సైతం పేదలకు కాకుండా ఉన్నత వర్గాలు , వ్యాపారస్తులు, ఉద్యోగులు, సమాజంలోని ధనికవర్గం కూడా ఉచితంగా స్కాలర్షిప్పులను పొందాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. దాదాపు 7 లక్షలకు పైగా వచ్చిన దరఖాస్తులలో దాదాపు 2 లక్షలు మాత్రమై నిజమైన లబ్దిదారులని సదరు అధికారుల అంచనా !? దీనిపై త్వరలో ప్రభుత్వం వివరణ ఇచ్చి, ఒక ప్రణాళిక ప్రకటిస్తే అర్హులైన అభ్యర్థులు విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకునే వీలుంటుంది. ఉన్నత విద్య కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఊరట లభిస్తుంది.

విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను స్వాగతించి విద్యార్థుల అభ్యున్నతికి తద్వారా సమసిజాభివృద్ధికి సహకరించి మన ఆంధ్ర ప్రదేశ్ ను అభివృధి పధంలో తీసుకెళ్లాలని కోరుకుంటూ...



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com
rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

Regd.Office
6-45/1, Rayapudi,
AMRDA region,
Thullur (M), Guntur
Dt. AP-522237

దమ్ లగా కె హైసా

ముప్ఫయి రెండు శీతాకాలాలను దాటుకుని బోట్ క్లబ్ రాలీ ఉత్తేజం బోర్డర్లకి చేరింది. దాదాపు ఆర్నెల్ల కిందట కేంద్రం తీసుకువచ్చిన మూడు ఆర్డినెన్సులపై నిప్పు రాజుకుంది. డిల్లీ, పంజాబ్, హర్యానా, చండీఘర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల రైతులు వాటికి వ్యతిరేకంగా ఉద్యమరూపం తీసుకున్నారు. సరైన చర్చ లేకుండా హడావిడిగా ఆమోదింపజేయడంలో అంతిమంగా పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు రైతులు భావిస్తున్నారు. వ్యవసాయ చట్టాలవల్ల జరగబోయే లాభనష్టాల మీద విస్తృతంగా జరుగుతున్న చర్చతో పాటు, సింఘు, టిక్రీ, ఘాజీపూర్ సరిహద్దుల్లోని రైతు ఉద్యమస్వభావాన్ని సరిగా అర్థం చేసుకోవడం అవసరం. ఎక్కడ సమస్య కనపడితే అక్కడ ప్రత్యక్షమయ్యే 'ఆందోళన్ జీవుల' మాదిరిగా నేను కూడా ఈ మూడు ప్రాంతాలూ తిరిగాను. 'ఎముకలు కొరికే చలిలో లక్షలాది రైతులు రోడ్లమీద నిస్సహాయంగా పడి ఉంటే!' తరహా మూస విశ్లేషణలు, పడికట్టు పదాలు పనికిరావని అర్థమయింది. ఆ రైతులేం మామూలుగా రాలేదు, **'దమ్ లగా కె హైసా'** అంటూ సరిహద్దుల మీదకి కుప్పించి దూకారు. పాత అనుభవానికి, కొత్త సాంకేతికతని జోడించి వచ్చారు. వారి వెనుక మండీలు, ఖల్సాలు, ఎన్జీవోలు ఉన్నాయేమోనని వెతకడం కాదు ముఖ్యం, వారు దేనికోసం, ఎవరికి ఎదురుగా, ఎంత స్థిరంగా నిలబడి ఉన్నారన్నది ముఖ్యం. రెండునెలలుగా సాగుతున్న ఆందోళనల్లో తోటివారు చనిపోతున్నాసరే ధైర్యం, సాహసం, పౌరుషం, పట్టుదల- ఒక్కమాటలో చెప్పాలంటే 'నిబ్బరం'గా ఉద్యమాన్ని నడుపుతున్నారు.

మూడు సరిహద్దు ప్రాంతాల్లో తిరుగుతున్నపుడు అకస్మాత్తుగా ప్రత్యేక ఆవరణంలోకి వెళ్ళినట్లు ఉంటుంది. రిపబ్లిక్ డే ఘటన తర్వాత నాలుగంచెల నిర్బంధ వలయాలు పెట్టారు. అవి దాటుకుని అడ్డదారుల గుండా లోపలికి వెళితే రైతుసముద్రం అలలై పలకరిస్తుంది. ఉద్యమం స్థానీయముద్రతో నడవడం ఎలా ఉంటుందంటే రచ్చబండ ఉదయాలు పేపర్లు ముందేసుకుని రాజకీయాలను వాడీ వేడిగా చర్చిస్తూ ఉంటాయి. చేయి సాచి అడగకుండానే పెద్దపెద్ద లంగర్లు- గాజర్ హల్వా, పనీర్ రోటీ, ఆలూ బోండా, దూద్ కా మీఠాలతో ఆకలిని రుచికరంగా తీరుస్తాయి. నీలంరంగు దుస్తులు, సాంప్రదాయక వేషధారణతో చేతికి, మెలికి కర, కిర్పణులు ధరించిన ఖల్సా భక్తులు మేలుజాతి గుర్రాలు ఎక్కి నిర్బంధ వలయాలకి ఇవతల పహారా కాస్తుంటారు. ప్రతి ట్రాక్టరు గుడారం వేసుకుని వెచ్చనిగూడులా మారి మెత్తలు, కంబళ్ళతో ఎముకలు కొరికే చలిని ఓడిస్తుంటుంది. గుమిగూడి గుండ్రంగా కూచున్న పగిడీపెద్దలు- ఇళ్లనుంచి దుమ్ముదులిపి తెచ్చుకున్న పురాతన హుక్కాగొట్టాలను తన్మయత్వంతో పీలుస్తుంటారు. వేలాదిమంది టెంట్లకింద నిల్చుని, కూచుని, నడుంవాల్చి పెద్దపెద్ద వేదికల మీది ఉపన్యాసాలు వింటుంటారు. అప్పటివరకూ కులాసాగా సెల్ ఫోన్ చూస్తూ ఉన్న యువకుడిని ఏ వార్త విచలితుడిని చేస్తుందో ఏమో రివ్వున లేచి జెండా చేతబూని తనొక్కడే ఒక సైన్యమై 'కిసాన్ జిందాబాద్' అంటూ అశ్రభశ్రరభలు వేస్తాడు. బల్లేబల్లే గీతాలతో హోరెత్తుతూ కొన్ని ట్రాక్టర్లు బుర్రుమంటూ సాగుతుంటాయి. కళ్ళవెనుక విషాదాలను దాచుకున్న పంజాబీ మహిళా జలపాతాలు ఆకాశానికి పిడికిళ్ళు ఎత్తుతారు. పిల్లలు విస్ఫారిత నేత్రాలతో నవలోకాన్ని చూస్తుంటారు. వీరంతా- ఎవరో చెప్పి కూడగట్టితే రంగంలోకి దిగినవారు కాదు. బలీయమైన తక్షణ ఉద్వేగాలు, అవసరాలు గుండెనుంచి తన్నుకు వస్తుంటే నిలవలేక కాలు మోపినవారు.

కమ్యూన్ జీవితాన్ని కలలు కనేవారికి ఈ ఉద్యమ ప్రాంతాలు సజీవ ఉదాహరణలు. పదిమంది కూడి వంటలు వడ్డనలు, మీటింగులు, పంచాయితీలు, ఊరేగింపులు, కాపలాలు, పారిశుధ్యం, ఒకటేమిటి! **సామూహిక చేతన బలం కనబడుతూ ఉంటుంది.** ఎన్నెన్ని యంత్రాలంటే! వేలమందికి ఒకేసారి టీ మరిగించేవి, రొట్టెలు తయారు చేసేవి, బట్టలు ఉతికేవి, అంట్లు తోమేవి అనేకం. తాత్కాలికంగా కట్టిన పాఠశాలలు, గురుద్వారాలు, ఆసుపత్రులు, పుస్తకశాలలు, పార్టీ ఆఫీసులు, ఆఖరికి రైతులకి న్యాయ సహాయం అందించడానికి లాయర్లతో కూడిన బెంచ్- ఇక్కడ జీవితం విస్తరిస్తూనే ఉంది. ఉద్యమం మీద నిర్బంధాన్ని మరింత మొరటుగా చూపడానికి కేంద్రం కాస్త సమయం తీసుకుంటుంది. ఎందుకంటే ప్రజలలో బలమైన వర్గాలు ప్రభుత్వంతో తలపడుతున్నపుడు లెక్కలు చాలా మారతాయి. అలాగే 'ముజఫర్ నగర్లో జాట్లకి ముస్లిములు ప్రకటించిన సంఘీభావం ఆసక్తికరం. ఎడమొహం పెడమొహంగా ఉన్న భిన్న ప్రజాశ్రేణుల ఏకీకరణకి ఇటువంటివి సాయపడతాయి. ఈ ఐక్యత ఏలినవారికి గుబులు రేపుతుంది. ముళ్ళకంచెల వద్ద పూలమొక్కలు నాటుతామంటున్న రైతుల స్థితప్రజ్ఞతని నీరుకార్చే పథకరచన చాపకింద నీరులా సాగుతోంది. రైతులేమో అనుకున్నది సాధించేవరకూ కదలమంటున్నారు. అక్కడనుంచి వచ్చేసేపుడు గొప్ప ఉత్తేజమూ వల్లమాలిన బెంగా కలనేత భావంగా మారాయి. మసకచీకట్లూ మంచుతెరలూ పల్చగా కమ్ముకుంటున్న క్షణాల్లో తిరిగి చూసుకుంటూ నడుస్తున్నాను. టిక్రీ మెట్రోవంతెన కిందున్న గుడారం వెలుపల హుక్కా పీల్చుతున్న ఒక సర్దార్జీ ఆలాపన మొదలుపెట్టాడు. పంజాబీ గ్రామీణ యాస ఉన్న మార్మిక స్వరమది. ఆ గేయపు భావం చెవులను తాకి నన్ను నిలువెల్లా వణికించింది. "ఓ సోదరీ! పున్నమిరోజు నువ్వు కట్టిన రక్షాబంధన్ సాక్షిగా చెపుతున్నాను, రాత్రి గడిచాకే ఇంటికి తిరిగి వచ్చేది. నేను రాకుంటే సూర్యుడు ఎప్పటికీ ఉదయించడని గ్రహించు."

ఒక ఆందోళన జీవి (కె.ఎన్. మల్లీశ్వరి)
ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక
malleswari.kn2008@gmail.com

-సాక్షి సౌజన్యంతో...

RAJADHANIVARTALU.COM

'నాలుగు సవాళ్ల తో నాలుగో సింహం విధులు

1వ పేజీ తరువాయి

సృష్టించేందుకు పన్నిన కుట్రలను ఛేదించడమే కాకుండా.. ఆలయాలపై నిరంతర నిఘా పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మతపరమైన సంస్థలు, ఆలయాలను గుర్తించి.. జియో ట్యాగింగ్ చేయడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. అలాగే కోవిడ్ వ్యాక్సిన్ భద్రతా చర్యలను కూడా పోలీసులే చేపట్టారు. వైద్య ఆరోగ్య, మున్సిపల్ తదితర సిబ్బందికి వేస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమానికి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో హఠాత్తుగా వచ్చి పడిన పంచాయతీ ఎన్నికల విధులకు కూడా పోలీస్ శాఖ వెంటనే సిద్ధమైంది. నామినేషన్లు మొదలు.. ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ తదితరాలన్నింటికీ బందోబస్తు నిర్వహిస్తూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చర్యలు తీసుకుంటోంది.

విధుల కోసం వ్యాక్సిన్ వాయిదా..

ఫ్రంట్‌లైన్ వారియర్స్ అయిన పోలీసు శాఖలోని దాదాపు 73 వేల మంది సిబ్బంది, 16 వేల మంది హోంగార్డులకు ఈ నెల 16 నుంచి వ్యాక్సినేషన్ వేయాలని అధికారులు తొలుత నిర్ణయించారు. కానీ వారికి వ్యాక్సిన్ వేస్తే నెల రోజులపాటు ఎలాంటి రియాక్షన్ లేకుండా పరిశీలనలో ఉంచాలి. అయితే రోజువారీ శాంతిభద్రతల నిర్వహణ, వ్యాక్సిన్ భద్రత, ఎన్నికల విధులకు విఘాతం కలుగుతుందని భావించిన అధికారులు, సిబ్బంది.. వ్యాక్సిన్ తీసుకునే కార్యక్రమాన్ని కూడా వాయిదా వేసుకున్నారు. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం మార్చి 5లోపు వీరికి వ్యాక్సిన్ వేయాల్సి ఉంది.

పోలీసు సిబ్బందికి సలామ్ చేస్తున్నా..

త్యాగాలకు ఏపీ పోలీసులు వెనుకాడరనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు. ప్రజా శ్రేయస్సు కోసం వ్యాక్సిన్ కూడా వాయిదా వేసుకొని.. సేవలందిస్తున్నందుకు పోలీస్ బాస్‌గా వారికి సలామ్ చేస్తున్నాను.

డీజీపీ డి.గౌతమ్ సవాంగ్

కుటుంబ ఒత్తిడి.. అయినా బాధ్యత ముఖ్యం

కోవిడ్ విధులు మొదలైనప్పటి నుంచి కుటుంబసభ్యులు మా గురించి భయపడుతున్నారు. అయినా కూడా కుటుంబాలకు దూరంగా, ప్రాణాలకు తెగించి ప్రజల కోసం సేవలందిస్తున్నాం. 14,362 మంది పోలీసులు కోవిడ్ బారిన పడగా, 109 మందిని కోల్పోయాం. దీంతో కనీసం వ్యాక్సిన్ వేయించుకుంటే.. ప్రశాంతంగా ఉంటాం కదా అని కుటుంబసభ్యులు మా మీద ఒత్తిడి చేస్తున్నారు. అయినా ఎన్నికల తర్వాతే వ్యాక్సిన్ వేసుకోవాలనే నిర్ణయం తీసుకుని విధులు నిర్వహిస్తున్నాం.

జె.శ్రీనివాసరావు, ఏపీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు

'అమరావతి ప్రాంత అభివృద్ధి

1వ పేజీ తరువాయి

రాజధాని పరిధిలో భవనాల వినియోగం, కరకట్ట రోడ్డు విస్తరణ, తదితర అంశాలపై ఆమె ఇదివరకే ఓ సర్వే చేపట్టారు. క్షేత్రస్థాయిలో పర్యటించారు. కరకట్ట నిర్మాణానికి అవసరమైన భూముల వివరాలకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజధాని పరిధిలో నిలిచిపోయిన భవనాల సముదాయాలనూ పరిశీలించారు.

అమరావతి అభివృద్ధిపై ఇటీవలే సమీక్ష..

ఏఎంఆర్డీఏ పరిధిలో కొత్తగా చేపట్టిన, ఇప్పటికే కొనసాగుతోన్న ప్రాజెక్టులు, భవన సముదాయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల తీరుతెన్నులను తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవలే ఓ సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. ఓ కమిటీని వేసి, భవన సముదాయాల నిర్మాణంపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందంటూ వెలువడిన అభిప్రాయాలకు అనుగుణంగా కమిటీ తెర మీదికి వచ్చిందని తెలుస్తోంది. ఈ కమిటీ ఇచ్చే నివేదికపైనే స్తంభించిన ప్రాజెక్టులు, భవన సముదాయాల భవిష్యత్ ఆధారపడి ఉంటుందనే వాదనలు ఉన్నాయి.

తప్పనిసరిగా అవసరమైన భవనాలు మాత్రమే..

అమరావతిని శాసన రాజధానిగా బదలాయించిన అనంతరం అక్కడ నెలకొనే డిమాండ్, జనాభా, నివాసం ఏర్పరచుకునే ఉద్యోగుల సంఖ్యను ఆధారంగా చేసుకుని.. తప్పనిసరిగా అవసరమైన భవన సముదాయాల నిర్మాణాలను మాత్రమే కొనసాగించేలా జగన సర్కార్ నిర్ణయాలను తీసుకోవచ్చని అంటున్నారు. పూర్తిస్థాయి రాజధానిని దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన కొన్ని భవనాల నిర్మాణాన్ని అక్కడితో ఆపివేసి, వాటిని ఇతర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చర్యలు ఉంటాయని తెలుస్తోంది. శాసన రాజధానికి తప్పనిసరిగా అవసరమైన భవనాలు, మౌలిక వసతులు సమకూర్చుకోవడం, నిర్మాణం మధ్యలో ఉన్న భవనాలు హైకోర్టు, ఇతర కట్టడాలను పరిశీలించి ఓ సమగ్ర నివేదికను ఈ కమిటీ ప్రభుత్వానికి అందజేస్తుంది.

'దమ్ లగా కె హైసా

1988 పార్లమెంటు శీతాకాల సమావేశాలకి ముందు, డిల్లీ అంతకు ముందు ఎరుగని కొత్త ఆందోళనతో బెంబేలెత్తింది. చెరకు మద్దతు ధర పెంచాలని, విద్యుత్, నీటి బకాయిలు రద్దు చేయాలని పశ్చిమ యూపీ నుంచి కదం తొక్కుతూ వచ్చిన అయిదు లక్షలమంది రైతులు బోట్ క్లబ్ పచ్చికబయళ్ళ మీదుగా ఇండియా గేట్ వరకూ నిండిపోయారు. భారత కిసాన్ సమితికి చెందిన మహేంద్ర సింగ్ తికాయత్ దీనికి నాయకత్వం వహించాడు. ఊరేగింపులు, నినాదాలు, ఉపన్యాసాల నియమబద్ధ ఆందోళన కాదది. లక్షలమంది రైతులు తమ పల్లెజీవితాన్ని తెచ్చి కాస్మో పాలిటన్ డిల్లీకి అతికించారు. వారు కాలినడకన పరుగులు పెడుతూ, ఎడ్లబళ్లని ఉరుకెత్తించి, ట్రాక్టర్లు బారులు తీర్చివచ్చారు. తమతోపాటు గేదెలు, ఆవులు తోలుకొచ్చారు, వాటికి పచ్చిక మేపి రెండుపూట్లా పాలు పిండారు, పుట్టగొడుగులు మొలిచినట్లు గుడారాలు వేసుకున్నారు. నున్నటి తారు రోడ్లమీద వంటబట్టీలు పెట్టారు, మంచం బద్దీలను మడిచి తెచ్చి, ఇక్కడ విప్పి ఎండుగడ్డి పడకలు వేసుకున్నారు. పాటలు పాడారు, పంచాయితీలు నడిపారు.

అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం రైతుల 35 డిమాండ్ చార్టర్ని లెక్కచేయలేదు. ఒకరోజు అనుకున్న నిరసన కాస్తా వారమయింది. రాజ్యం కుయుక్తితో ఆహార పదార్థాలకి అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి, నీటి సదుపాయాలను బంద్ చేసింది. ఎత్తుకి పైఎత్తు వేసిన రైతులు, డిల్లీ సంపన్నవర్గాలు తిరిగే ప్రాంతాలను మలమూత్ర విసర్జనతోనింపేశారు. పారిశుధ్యం పెద్దవిషయం అయింది. ఇతరేతర కారణాలు కూడా తోడయ్యి ప్రభుత్వం రైతుల డిమాండ్లకు సూత్రప్రాయంగా తలొగ్గింది. హక్కులను సాధించుకోవడానికి అంతవరకూ ఉన్న నిరసన చట్రాలను బోట్ క్లబ్ రాలీ బద్దలుగొట్టింది. పల్లెలకి ఆగ్రహం వస్తే అది ఎంత స్వాభావికంగా, కరపచ్చిగా ఉంటుందో తెలిసివచ్చింది. అప్పటి బిజెపికి పార్లమెంటు బలం- ఇద్దరు ఎంపీలు. వారు ఈ రాలీ మీద స్పందిస్తూ **"ఏడురోజుల పాటు జరిగిన బోట్ క్లబ్ రాలీ- రాబోయే మరిన్ని రాలీలకి సూచన. రైతు తిరగబడితే దేశమే తిరగబడినట్లు."** అన్నారు. భవిష్యత్తుని చక్కగా ఊహించారు. అయితే ప్రతిపక్షం కాస్తా ప్రభుత్వం అయింది. ఈరోజు బిజెపి ఎంపీ సీట్లు 303. స్వరం మారి, వ్యంగ్యం రాజముద్రయి ప్రజాస్వామిక వాదులని వెక్కిరిస్తోంది.

కమ్యూన్ జీవితాన్ని కలలు కనేవారికి ఈ ఉద్యమ ప్రాంతాలు సజీవ ఉదాహరణలు. పదిమంది కూడి వంటలు వడ్డనలు, మీటింగులు, పంచాయితీలు, ఊరేగింపులు, కాపలాలు, పారిశుధ్యం, ఒకటేమిటి! **సామూహిక చేతన బలం కనబడుతూ ఉంటుంది.** ఎన్నెన్ని యంత్రాలంటే! వేలమందికి ఒకేసారి టీ మరిగించేవి, రొట్టెలు తయారు చేసేవి, బట్టలు ఉతికేవి, అంట్లు తోమేవి అనేకం. తాత్కాలికంగా కట్టిన పాఠశాలలు, గురుద్వారాలు, ఆసుపత్రులు, పుస్తకశాలలు, పార్టీ ఆఫీసులు, ఆఖరికి రైతులకి న్యాయ సహాయం అందించడానికి లాయర్లతో కూడిన బెంచ్- ఇక్కడ జీవితం విస్తరిస్తూనే ఉంది. ఉద్యమం మీద నిర్బంధాన్ని మరింత మొరటుగా చూపడానికి కేంద్రం కాస్త సమయం తీసుకుంటుంది. ఎందుకంటే ప్రజలలో బలమైన వర్గాలు ప్రభుత్వంతో తలపడుతున్నపుడు లెక్కలు చాలా మారతాయి. అలాగే 'ముజఫర్ నగర్లో జాట్లకి ముస్లిములు ప్రకటించిన సంఘీభావం ఆసక్తికరం. ఎడమొహం పెడమొహంగా ఉన్న భిన్న ప్రజాశ్రేణుల ఏకీకరణకి ఇటువంటివి సాయపడతాయి. ఈ ఐక్యత ఏలినవారికి గుబులు రేపుతుంది. ముళ్ళకంచెల వద్ద పూలమొక్కలు నాటుతామంటున్న రైతుల స్థితప్రజ్ఞతని నీరుకార్చే పథకరచన చాపకింద నీరులా సాగుతోంది. రైతులేమో అనుకున్నది సాధించేవరకూ కదలమంటున్నారు. అక్కడనుంచి వచ్చేసేపుడు గొప్ప ఉత్తేజమూ వల్లమాలిన బెంగా కలనేత భావంగా మారాయి. మసకచీకట్లూ మంచుతెరలూ పల్చగా కమ్ముకుంటున్న క్షణాల్లో తిరిగి చూసుకుంటూ నడుస్తున్నాను. టిక్రీ మెట్రోవంతెన కిందున్న గుడారం వెలుపల హుక్కా పీల్చుతున్న ఒక సర్దార్జీ ఆలాపన మొదలుపెట్టాడు. పంజాబీ గ్రామీణ యాస ఉన్న మార్మిక స్వరమది. ఆ గేయపు భావం చెవులను తాకి నన్ను నిలువెల్లా వణికించింది. "ఓ సోదరీ! పున్నమిరోజు నువ్వు కట్టిన రక్షాబంధన్ సాక్షిగా చెపుతున్నాను, రాత్రి గడిచాకే ఇంటికి తిరిగి వచ్చేది. నేను రాకుంటే సూర్యుడు ఎప్పటికీ ఉదయించడని గ్రహించు."

ఒక ఆందోళన జీవి (కె.ఎన్. మల్లీశ్వరి)
ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక
malleswari.kn2008@gmail.com

-సాక్షి సౌజన్యంతో...

RAJADHANIVARTALU.COM

'2,640 గెలిచాం.. కాదని నిరూపించండి'

- **మాట మార్చడం ఆయనకు అలవాటే**
- **ఎస్ఈసీ, గవర్నర్‌పైనా ఫిర్యాదు చేస్తాడు**
- **ఎన్నికల్లో ప్రజలు తమను గుండెల్లో పెట్టుకున్నారని హర్షం**
- **మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి**

రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు చంద్రబాబు పరిస్థితి ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎవరో ఒకరిపై నిందలు వేయడం ఆయనకు అలవాటని చెప్పారు. ఏదైనా వైఫల్యాలను పక్క వారిపై వేయడం చంద్రబాబుకి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. కాదు కూడదు అంటే ప్రజలదే తప్పు అంటాడని పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2,640 పంచాయతీల్లో తమ మద్దతుదారులు గెలిచారని ఇది తప్పని ఎవరైనా నిరూపించండి అంటూ సవాల్ విసిరారు.

టీడీపీ చెప్పిన లెక్కలను తాము ప్రశ్నించామని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. 1,055 స్థానాలు ఎక్కడ గెలిచారో చెప్పమని అడిగామని తెలిపారు. మిగిలిన 500 ఎక్కడ ఉన్నాయో టీడీపీ చెప్పాలని ప్రశ్నించారు. తాము నిరూపిస్తామనేసరికి చంద్రబాబు మాట మార్చాడని మండిపడ్డారు. ఇందులో ఏది నిజం..? గెలుపా.. ఎన్నికల సంఘం వైఫల్యమా..? సందేహాలు వ్యక్తం చేశారు. ఆయనకున్న అధికారాలను విచక్షణతో వాడాల్సింది పోయి ఏకపక్షంగా వ్యవహరించారని సజ్జల ఆరోపించారు. అధికార పక్షానికే కాళ్లూచేతులూ కట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీకు ఎలా కావాలంటే అలా ఆడుతూ వచ్చాడని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీయడానికి ఎంతగా వాడుకోవాలో వాడుకున్నారని చంద్రబాబు తీరుపై సజ్జల మండిపడ్డారు. కలెక్టర్లను బెదరగొట్టారు.. ఆలయాలకు వెళ్లి మొక్కులు మొక్కారని నిమ్మగడ్డ వ్యవహారాన్ని గుర్తుచేశారు. ఎప్పుడూ జరిగే విధంగా 14-15 శాతం ఏకగ్రీవాలయ్యాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు.

కాదని నిరూపించండి

పంచాయతీ ఎన్నికల్లో పరువుపోవడంతో ఇప్పుడు ఉన్నట్లుండి ఎన్నికల సంఘంపై దాడి మొదలుపెట్టారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. మొదటి దశ ఫలితాలు చూసి చంద్రబాబు మాట మార్చారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల సంఘంపైనే కాదు గవర్నర్‌పై కూడా ఫిర్యాదు చేశాడని పేర్కొన్నారు. కేంద్ర బలగాలు కావాలని కోరాడు.. ఐక్య రాజ్యసమితి శాంతి సైన్యం కావాలని అడగలేదు.. సంతోషమని ఎద్దేవా చేశారు. గెలిచిన తమ పార్టీ మద్దతుదారుల వివరాలతో మొత్తం ఒక వెబ్‌సైట్ కూడా అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 2,640 పంచాయతీల్లో వైఎస్సార్సీపీ మద్దతుదారులు గెలిచారని సజ్జల ప్రకటించారు. వాటిలో చాలా వరకు ఫొటోలతో సహా వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచినట్లు వివరించారు. దానిలో ఉన్న సమాచారం తప్పని ఎవరైనా ఛాలెంజ్ చేయవచ్చని సవాల్ విసిరారు.

వచ్చే ఎన్నికల్లో కూడా మాదే విజయం

ఇన్ని పంచాయతీలు గెలుచుకున్నప్పటికీ వైఎస్సార్సీపీ పతనం ప్రారంభమైందని చంద్రబాబు అనడం విడ్డూరంగా ఉందన్నారు. కింద పడి కూడా పైచేయి తనదేనని చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం ఆయనకు అలవాటేనన్నారు. మోదీని తిట్టినా హత్తుకున్నా ఆయనకే సాధ్యమని పేర్కొన్నారు. చారిత్రక కర్తవ్యమంటూ రాహుల్‌తో జతకట్టడం ఆయనకే చెల్లిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా తమ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోతే రెండు మాటలు మాట్లాడవచ్చు.. మరీ ఇంతగా అబద్ధాలు చెప్పడం సరికాదని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ఎవరూ వేలెత్తి చూపలేని విజయం మాదని, నమ్మితే ఎంతగా గుండెల్లో పెట్టుకుంటారని నిరూపించారని ఎన్నికల ఫలితాలపై సజ్జల తెలిపారు.

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తే ధిక్కరణ అంటూ నోటీసులు ఇస్తున్నారని, ఇప్పటికీ రాష్ట్ర ఎన్నికల అధికారిపై తమకు గౌరవం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తోకకుక్కను ఆడించినట్లు కనిపించిందని ఎద్దేవా చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ వెళ్లడం ఆగిపోయి 12 రోజులైందని తెలిపారు. విశాఖ ఉక్కుపై తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నీ చెప్పారని తెలిపారు. సీఎం జగన్ క్షుణ్ణంగా లేఖ రాశారని.. చేయాల్సినదంతా చేస్తున్నాం.. చేస్తామని చెప్పారు. ఒక ప్రభుత్వం ఏమేమి చేయాలో అన్ని చేస్తామని స్పష్టం చేశారు.

ఫాసిస్టు మూకల ఆగడాలు - నాడు నేడు

గణతంత్ర దినోత్సవంతో మొదలైన బిజెపి అగంతక రాజకీయాలు తర్వాత కూడా కొనసాగాయి. జనవరి 26 సాయంత్రానికే ఢిల్లీలో హింసాత్మక చర్యలకు పాల్పడిన ముఠా ఎవరిది, ఎవరి ప్రాబల్యంతో, ప్రోద్బలంతో పని చేసింది అన్న వాస్తవాలు దేశం ముందు కుప్పలుతెప్పలుగా వెలుగు చూసినా అగంతక చర్యలు నిలువరించి పరువు కాపాడుకోవటానికి కేంద్ర హౌంశాఖ వీసమెత్తు ప్రయత్నం కూడా చేయలేదు. జనవరి 28 రాత్రికి ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లోని ఘాజీపూర్ వద్దనున్న రైతు నిరసన శిబిరానికి కరెంటు, నీళ్లు సరఫరా నిలిపి వేసింది యోగి ఆదిత్యన

ఆధ్యాత్మికం
దేవుడు ఎలా ఉంటాడు?

ఒకసారి బాగ్దాదు నగరంలో గొప్ప ధార్మిక సభ జరుగుతోంది. వేలాది మంది ప్రజలు ఆ సభలో పాల్గొన్నారు. అనేకమంది పండితులు ప్రజలను ఉద్దేశించి ప్రవచనం చేస్తున్నారు. అంతలో ఒక వ్యక్తి సభలోకి ప్రవేశించి, పండితులకు ఒక సవాలు విసిరాడు. మధ్యలో అకస్మాత్తుగా ఇలా మాట్లాడడం సభా మర్యాద కాదని, సభ ముగిసిన తరువాత మాట్లాడమని నిర్వాహకులు అతనికి నచ్చజెప్పారు. కాని అతను తన ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిందేనని పట్టుబట్టాడు. దీంతో నిర్వాహకులకు ఒప్పుకోక తప్పలేదు. అప్పుడతను, పండితులను ఉద్దేశించి, 'మీరు చెబుతున్న ప్రకారం, ఈసృష్టి మొత్తానికి ఒక కర్త ఉన్నాడు. అయన అల్లాహ్, అంటే సృష్టికర్త. మరి ఆయనే సమస్తాన్ని సృష్టించినప్పుడు 'ఆయన్ని' ఎవరు సృష్టించారు?ఆయనకు ముందు ఎవరున్నారు?. 'అని ప్రశ్నించాడు.

సభలో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. పండితులు అతని ప్రశ్నకు సమాధానం చెప్పారు. కాని అతను సంతృప్తి చెందలేదు. పండితులు తల పట్టుకున్నారు. అతనికి అర్థమయ్యేలా సంతృప్తికరమైన సమాధానం ఎలా చెప్పాలో వారికి అర్థం కాలేదు. ఆవ్యక్తి గర్వంగా సభికుల వైపు చూశాడు. అంతలో సభికుల్లోంచి ఓ పదకొండేళ్ళ బాలుడు సమాధానం చెబుతానని ముందుకొచ్చాడు. ఆవ్యక్తి బాలుణ్ణి చూసి,'నువ్వు సమాధానం చెబుతావా?. అంటూ వెటకారంగా నవ్వాడు. ఆ బాలుడు ఏమాత్రం తొణక్కుండా, 'అవును నేనే.. మీప్రశ్న మరోసారి వినిపించండి.' అన్నాడు.

'అన్నిటికీ అల్లాయే అంటున్నారుగదా.. మరి అల్లాహ్‌కు ముందు ఎవరున్నారు? 'అని ప్రశ్నించాడు. అప్పుడా బాలుడు, 'మీకు ఒకటి, రెండు ఒంట్లు వచ్చుగదా..? ఒకటి నుండి పది వరకు లెక్కించండి'. అన్నాడు. 'ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఇదేమి పిచ్చి ప్రశ్న' అంటూనే ఒకటి నుండి పది వరకు లెక్కించాడు. 'పది తరువాత..?' అన్నాడా బాలుడు. 'పదకొండు..పన్నెండు..'ఇలా ఎంతవరకైనా వెళ్ళవచ్చు.'అన్నాడా వ్యక్తి. 'అవును కదా..! అలాగే పది నుండి వెనక్కి లెక్కించండి. 'అన్నాడా బాలుడు. 'పది..తొమ్మిది..ఎనిమిది..ఇలా .. ఒకటి వరకు వచ్చి ఆగి పొయ్యాడు.' 'తరువాత..? లెక్కించండి..'అన్నాడు బాలుడు. 'తరువాత ఇంకేముంటుంది. ఏమీలేదు.. సున్నా.. శూన్యం.' అన్నాడా వ్యక్తి.'..కదా..? అల్లాహ్ కు ముందు కూడా ఏమీ లేదు.. అంతా శూన్యం. అన్నిటికీ కర్త ఆయనే..'అన్నాడు బాలుడు. సభలో కరతాళ ధ్వనులు మిన్నంటాయి. ప్రశ్నించిన వ్యక్తి ముఖం వాడిపోయింది. వెంటనే రెండో ప్రశ్న సంధించాడు. 'అల్లాహ్ అన్నిటినీ చూస్తున్నాడు గదా.. మరి ఆయన ముఖం ఎటు వైపు ఉంది? ఏక కాలంలో అన్ని వైపులా చూడడం సాధ్యమా? రుజువు చెయ్యి.'అంటూ సవాలు విసిరాడు. అప్పుడా బాలుడు, ఒక దీపం (కొవ్వొత్తి) వెలిగించి, దీని వెలుగు ఎటు వైపు ఉందో చెప్పమన్నాడు. ఆ వ్యక్తికి విషయం అర్థమైపోయింది. దీపం వెలుగు ఏక కాలంలో అన్ని వైపులా ప్రసరిస్తోంది. తన ప్రశ్నకు సమాధానం లభించడంతో.. ఏంచేయాలో అర్థం కాక తల పట్టుకున్నాడతను. కాని వెంటనే తేరుకొని,' అల్లాహ్ ఉనికిని గుర్తించడమెలా? ఆయన ద్రవ రూపమా.. ఘన రూపమా.. లేక పొగ రూపమా.. లోహ రూపమా?.. లేక మరేదైనానా..? 'అంటూ మరో ప్రశ్న సంధించాడు. దానికా బాలుడు,' మీరెప్పుడైనా మరణ శయ్యపైఉన్న వ్యక్తిని చూశారా? చివరి ఘడియల్లో అతనితో మాట్లాడారా?' అని ప్రశ్నించాడు. 'ఎవరో ఎందుకు.. స్వయంగా మాతండ్రిగారి ప్రాణం నా చేతుల్లోనే పోయింది. మాట్లాడుతూ..మాట్లాడుతూనే ఆయన వెళ్ళిపొయ్యారు. 'అన్నాడా వ్యక్తి. 'అంటే , అప్పటి వరకూ చలనంతో ఉన్నవ్యక్తి చలన రహితమయ్యాడు. ఆ స్థితికి కారణమేమిటి?' ప్రశ్నించాడు బాలుడు.'జీవం, లేక ఆత్మ దేహాన్ని విడిచి పోయింది.'అన్నాడతను. 'అవునా..? అయితే ఆ పోయే ఆత్మను ఎలాగూ మీరు చూసే ఉంటారు. అది ద్రవ రూపంలో ఉందా.. ఘన రూపంలో ఉందా.. పొగ రూపంలో ఉందా.? లేక మరేదైనా రూపంలో ఉందా? 'అన్నాడు బాలుడు. దానికా వ్యక్తి,' పోయే ప్రాణం ఎలా కనబడుతుంది? అది ఆత్మ, అదొక వెలుగు. దేహాన్ని విడిచి వెళ్ళిపోయింది. దాన్ని ఎవరూ చూడలేరు. 'అన్నాడు. 'భౌతిక దేహాన్ని విడిచి వెళ్ళే ఆత్మనే చూడలేనప్పుడు, సకల ఆత్మల్ని, సమస్తచరాచర సృష్టిని, సృజించిన పరాత్పరుణ్ణి ఎలా చూడగలం... ఆ వెలుగును దర్శించడం ఎవరి తరం? 'అన్నాడు బాలుడు. సభలో మరోసారి కరతాళ ధ్వనులు మిన్నంటాయి. కత్తి వేటుకు నెత్తురు చుక్క లేనట్లు ఆవ్యక్తి ముఖం మాడి పోయింది. అయినప్పటికీ, దింపుడు కల్లం ఆశతో తలవంచుకొని, మరో ప్రశ్న సంధించాడు. ' మీరు చెబుతున్న ప్రకారం, మంచి వాళ్ళంతా స్వర్గానికి పోతారు. అక్కడ అనేక రకాల, రుచికరమైన పదార్థాలను ఆస్వాదిస్తారు. అనేక అనుగ్రహాలను అనుభవిస్తారు. మరి.. స్వేద, మల, మూత్ర విసర్జనల అవసరం కలగదా?.' అన్నాడు.దానికా బాలుడు,'మీరు, నేను, సమస్త జనావళి అమ్మ కడుపులో నవ మాసాలు ఉన్నాం. అక్కడ కూడా మనకు ఆహారం అందింది. కాని అక్కడ మీరు ప్రస్తావించిన అవసరాలు కలగలేదు. అది దేవుడు ఏర్పరచిన వ్యవస్థ. మరి స్వర్గంలాంటి మహోన్నత పరిశుద్ధ వ్యవస్థలో అలాంటి అవసరం ఏర్పడే అవకాశమే లేదు. 'అన్నాడు బాలుడు.ఇక ఆవ్యక్తి దాదాపుగా ఓటమిని అంగీకరిస్తూ, మరో చివరి ప్రశ్నకూడా అడిగాడు. 'మీ నమ్మకం ప్రకారం, మానవులు మట్టితో, జిన్నాతులు అగ్నితో పుట్టించ బడ్డారు. చెడుచేసిన వారిని నరకాగ్నిలో వేసి శిక్షించడం జరుగుతుంది. మరి అగ్నితోనే సృష్టించబడ్డ జిన్నాతులపై అగ్నిశిక్ష ఎలా ప్రభావం చూప గలుగుతుంది? అదీ ఇదీ రెండూ అగ్నే కదా..? 'అన్నాడు. 'సరే దీనికీ నేను సమాధానం చెబుతాను. కాకపోతే ఒక చిన్న పని చెయ్యాల్సి ఉంటుంది. మీరు అంగీకరిస్తే..?' ఈ మాట వింటూనే ఆవ్యక్తి మోముపై చిరు దరహాసం తొణికిసలాడింది. ఇప్పుడు చిక్కాడు పిల్లాడు.. అనుకుంటూ.. 'నాకేమీ అభ్యంతరం లేదు. 'అన్నాడు సగర్వంగా..వెంటనే ఆబాలుడు కొద్దిగా మట్టి తీసుకొని అతని ముఖంపైకి విసిరాడు. అది అతని కళ్ళలో పడింది. 'ఇదేమిటీ.. ఇలాచేశావ్ ..? 'అంటూ ఆగ్రహిస్తూ.., కళ్ళలో మట్టి తుడుచుకో సాగాడు ఆవ్యక్తి. 'మట్టి మనిషైన మీకు మట్టివల్ల ఎలా ప్రభావం పడిందో, ఎలా బాధ కలిగిందో, అలాగే అగ్నితో సృష్టించ బడిన వారికీ బాధ కలుగుతుంది. ఇలానే వారు శిక్ష అనుభవిస్తారు. దేవుడు ఎలా ఉంటాడో చూపించమంటున్నారు కదా.. మీబాధ ఎలా ఉందో నాకు చూపించండి. ఆబాధను గనక మీరు నాకు చూపించగలిగితే నేను మీకు దేవుణ్ణి చూపిస్తాను. 'అన్నాడు బాలుడు ప్రశాంత చిత్తంగా. దీంతో సభికులంతా జయజయ ధ్వానాలు చేస్తూ ఆ బాలుణ్ణి భుజాలపై ఎక్కించుకొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. తరువాత బాలుడు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సభకు సలాములు చెబుతూ వినమ్రంగా అక్కడినుండి వెళ్ళిపోయాడు. ఆనాటి ఆ పదకొండేళ్ళ బాలుడు మరెవరోకాదు. ఇమామ్ హజ్రత్ అబూ హనీఫా రహ్మతుల్లాహి అలైహ్ .

– ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన నారా లోకేష్

రాజధాని వార్తలు, డెస్క్: తన వంతు గా స్వర్ణకారుల సంక్షేమానికి 5 లక్షల రూపాయిల ఆర్థిక సహాయాన్ని లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ కి అందజేస్తున్నట్టు ప్రకటించిన నారా లోకేష్

● ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.కానీ ఇప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే పెద్ద సమస్యగా మారింది.

● కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్య సమస్య వస్తే ఆర్థికంగా ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయి.

●మన రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంది.

●మనకి కూతవేటు దూరంలో దేశంలోనే నెంబర్ 1 ఆసుపత్రి ఎయిమ్స్ ఉంది.

●అయినా మనం ఇక్కడ హెల్త్ క్యాంప్స్ పెట్టుకోవాల్సిన పరిస్థితి.

●ఎందుకో తెలుసా రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత,జగన్ రెడ్డి నిర్లక్ష్యం.

●ఎయిమ్స్ నిర్మాణానికి కావాల్సిన ఇసుక లేదు,కనీస మౌలిక వసతులు కల్పించలేదు.

●ఇది నేను అంటున్న మాట కాదు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయమంత్రి అశ్వినీకుమార్ చౌబే చెప్పిన సమాధానం.

● రాష్ట్ర ప్రభుత్వ చెత్త ఇసుక విధానం,త్రాగునీరు సదుపాయం,డ్రైనేజీ వ్యవస్థ,రోడ్ల నిర్మాణం ఇలా ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందకపోవడం వలనే ఎయిమ్స్ నిర్మాణం పూర్తి చేయలేకపోతున్నాం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

●ఎయిమ్స్ పూర్తి అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుంది.ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.ఎంతో మందికి ఉపాధి,ఉద్యోగావకాశాలు దక్కుతాయి.

●ఎయిమ్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికైనా సహకరించాలి.

●ఈ రోజు లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నాం.

●పలు రకాల రక్త పరీక్షలు చేయిస్తున్నాం.అలాగే షుగర్,బీపీ,థైరాయిడ్ కి మందులు ఇస్తున్నాం.

●స్వర్ణకారులు తయారు చేసే ఆభరణాలు మెరుస్తూ ఉంటాయి.కానీ వారి జీవితాల్లో ఆనందం ఉండదు.

●ఆర్థిక ఇబ్బందులు,పనిచేసే చోట సరైన సదుపాయాలు లేక ఆరోగ్య సమస్యలు,కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితులు ఇలా అనేక సమస్యలు ఉన్నాయి.

●వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎటువంటి సహకారం లేక స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకోవడం చూసాం.

●స్వర్ణకారుల జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వేల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసాం.

●ఒక వ్యక్తిగా సాధించలేదని ఒక సంఘంగా సాధించగలం.స్వర్ణకారుల సంక్షేమమే లక్ష్యంగా సొసైటీ పనిచేస్తుంది.

●లోన్స్ ఇప్పించడం కోసం నేనే స్వయంగా బ్యాంకు ప్రతినిధులతో మాట్లాడాను.కొంత మందికి లోన్స్ ఇప్పించగలిగాము.ఈ లోపు కరోనా,లాక్ డౌన్ కారణంగా కొంత ఆలస్యం అయ్యింది.ఇప్పుడు ఎక్కువ మందికి లోన్స్ ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

●ఇన్స్యూరెన్స్ కల్పించాం,ఆత్మహత్యలు చేసుకున్న స్వర్ణకారుల కుటుంబాలను ఆదుకున్నాం.

●ఆదాయం,ఆరోగ్యం,ఆనందం స్వర్ణకారుల జీవితాల్లో ఉండాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

●కరోనా సమయంలో కూడా లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వేల్ఫేర్ సొసైటీ పేద ప్రజలకు అండగా నిలిచింది.2 వేల మందికి నిత్యావసర సరుకులు అందించాం.

●స్వర్ణకారులు పనిచేసే చోట సరైన మౌలిక వసతులు లేక నిత్యం ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.

●వారికి వైద్య సహాయం అందించాలి అనే ఉద్దేశంతో ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నాం.

●సామాన్య ప్రజలు కూడా ఈ మెడికల్ క్యాంపు లో పరీక్షలు చేయించుకోవచ్చు.

●టెస్టుల తరువాత డాక్టర్ సలహాలు,అవసరమైన మందులు ఇస్తారు.

●లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వేల్ఫేర్ సొసైటీ సేవలు మరింత విస్తరిస్తాం.

●స్వర్ణకారుల పిల్లల చదువుకి సహకారం,పని చేసుకోవడానికి మెరుగైన పని ప్రదేశం,నగల తయారీ కోసం మిషన్లను కొనుగోలు చేసేందుకు రుణ సదుపాయం కల్పించడం ఇలా అనేక సదుపాయాలు కల్పించాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

●స్వర్ణకారుల వృత్తి కారణంగా కంటి సమస్యలతో బాధపడుతున్నారు త్వరలోనే కంటి పరీక్షలు నిర్వహించాడనికి ప్రత్యేక క్యాంపు నిర్వహించబోతున్నాం.

మీడియా ప్రశ్నలకు సమాధానంగా

–పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం వైకాపా అడ్డదారులు తొక్కింది

–టిడిపి బలపర్చిన అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసారు, కొన్ని చోట్ల కిడ్నాప్ చేశారు,హత్యలు చేశారు,బెదిరింపులకు దిగారు.అయినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారు. పంచాయతీ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థుల గెలుపుతో వైకాపా పతనం మొదలైంది.జగన్ రెడ్డి చెత్త పాలన పట్ల ఎంత వ్యతిరేకత ఉందొ పంచాయతీ ఎన్నికల్లో బయటపడుతుంది.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణూన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

విశాఖ ఉక్కు ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కి అంగీకరించి వైకాపా నాయకులు ఇప్పుడు డ్రామాలు మొదలెట్టారు.

ఎపిఎస్ఎస్‌డిసికి జీనియస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు

● ఎపిఎస్ఎస్‌డిసి సిబ్బందికి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి అభినందనలు

● కోవిడ్ వ్యాప్తి సమయంలోనూ యువతకు ఆన్ లైన్ ద్వారా నైపుణ్య శిక్షణకు ఈ గుర్తింపు

● ఎపిఎస్ఎస్‌డిసి సిబ్బంది సమక్షంలో మెమెంటో, సర్టిఫికెట్ అందజేత

రాజధాని వార్తలు,అమరావతి: కోవిడ్ సమయంలోనూ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు లబ్ధికలిగేలా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఆన్ లైన్ వర్చువల్ ద్వారా నిర్వహించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి)కు జీనియస్ ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ గుర్తింపు రావడం సంతోషంగా ఉందని ఆ సంస్థ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిలోని సంస్థ కార్యలయంలో ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, ఎండి సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్ లకు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు మెమెంటోను ఆ సంస్థ సౌత్ ఇండియా , ఏపీ కోఆర్డినేటర్ రాజా రమేష్, నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ రాఘవ అందజేశారు.

ఈ సందర్భంగా ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కోవిడ్ మహమ్మారి వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం లాక్డౌన్ ప్రకటించిన నేపథ్యంలో అందరూ ఇంటికే పరిమతం అయ్యారన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఎపిఎస్ఎస్‌డిసి ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఆన్ లైన్ ద్వారా మార్కెట్ లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో నిపుణులతో శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ రూపొందించామన్నారు. కోవిడ్ సమయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలతో కలిపి సుమారు 1,99,356 మంది లబ్ధి పొందారన్నారు. ఈ ఆన్ లైన్ శిక్షణలో భాగంగా అధ్యాపకులకు ఇండస్ట్రీ 4.0 స్కిల్స్, ఐబిఎం స్కిల్ బిల్ట్, ఈ లెర్న్ ఓక్, ఫైనాన్సియల్ మార్కెటింగ్ తోపాటు మార్కెట్ లో డిమాండ్ ఉన్న వివిధ కోర్సులపై నిపుణులతో శిక్షణ ఇవ్వడాన్ని జీనియస్ ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ గుర్తించడం సంతోషంగా ఉందన్నారు.

అనంతరం ఎపిఎస్ఎస్‌డిసి ఎండి సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్ మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో ఇళ్లలోనే ఉండే యువతకు ఆధునిక టెక్నాలజీల్లో నైపుణ్య శిక్షణ ఇస్తే బాగుంటుందని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి, ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి సూచించారని.. వారి ఆలోచనలకు కార్యరూపం ఇచ్చి 1,99,356 మందికి ఆన్ లైన్ శిక్షణ ఇవ్వగలిగామన్నారు. తమ సంస్థ చేపట్టిన ఈ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలకు జీనియస్ ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డు గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు.

జీనియస్ ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సౌతిండియా కోఆర్డినేటర్ రాజా రమేష్ మాట్లాడుతూ... కోవిడ్ సమయంలో ఇంతపెద్ద స్థాయిలో ఆన్ లైన్ ద్వారా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఎక్కడా నిర్వహించలేదన్నారు. కేవలం నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ ఎపిఎస్ఎస్‌డిసి మంచి ఫలితాలు సాధించిందన్నారు. వీటన్నింటినీ పరిశీలించిన తర్వాతే జీనియస్ ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కు ఎంపిక చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, ఎండి సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్ ఎపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వి. హనుమ నాయక్, డాక్టర్ డి.వి. రామకోటిరెడ్డితోపాటు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు మెమెంటోను సంస్థ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

www.apssdc.in

ఏపీ పంచాయతీ ఎన్నికలు మొదటి దశ ఫలితాలు

YSRCP: **2662,** TDP: **489,** OTH: **86**

LOCAL BODY ELECTIONS

3245	2616	24	510	95
Panchayats	YSRCP	YSRCP Rebel	TDP	Others

S No	District	In Phase 1	YSRCP	TDP	+ YSRCP Rebels
1	ANANTHAPUR	169	145	22	2
2	CHITTOOR	454	362	81	11
3	EAST GODAVARI	365	307	42	16
4	GUNTUR	337	260	62	15
5	KADAPA	206	179	25	2
6	KRISHNA	233	189	35	9
7	KURNOOL	193	159	33	1
8	POTTI SREERAMULU NELLORE	163	136	23	3
9	PRAKASAM	227	174	46	7
10	SRIKAKULAM	320	265	50	5
11	VISAKHAPATNAM	340	273	56	11
12	WEST GODAVARI	239	167	35	37
Total		3246	2616	510	119

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

EDUCATION

అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి
08645-246878

యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
0863-230101

ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి,949306571

ఎకలవ్య ఐ ఎ ఎస్ అకాడమీ, విజయవాడ
6300181832

విట్ యూనివర్సిటీ ఏపీ, ఐనవోలు
0863 2370444

SRM University AP, Neerukonda
0863-2429299

Kallam Engineering College, Guntur
0863-2119726

VENDORS

YSR Bahujana Sankchema Sangham
6305479394

సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి
7981075683, 9652246869

Ravikant IT consulting
9908188454

Divya Wedding Cards Vijayawada
0866-2479651

Films-direction Firoz
9246400125

Video Shooting Hareesh
9666643567

NRI Insurence needs call Naveen at 6305479394

Galisa S Real Estate Amaravati
7288851163

Madhu Graphics Designer Hyderabad
6303728907

Ecommerce Consulting call Naveen
9008640610

HOSPITALS

Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam
9032990138

డా. రహీమ్ బాషా హోసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌మందడం, గుంటూరు జిల్లా
8008685824

అప్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ.రెహమాన్ విజయవాడ
0866-2475087

Sastry Balm Ayur-Mangalagiri
7999959999

Nuface Clinic Dr.Mehboob Shaik
9849122788

A.Yesubabu Newcity Limb Ctr, Guntur
9951066705

INSTITUTIONS

జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239,8143444459

ఎఫ్రైనిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
0866-2466675

ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి
info@ivis.net
040-40038590

APSSDC Helpline Tadepalli
8004252422

ChaitanyaG.G. Bank Rayapudi Guntur Dt.
08645-244266

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

APNRT Helpline Tadepalli
0863-2340678

USA Smartdeals Gloves,masks
2489965595

శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి
9959308664

పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి
08645-234002

ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి
789998999

సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి
994860855

Digital Exponents Kishore Reddy.O
7793903754
digitalexponents.in

CHARITABLE

Immanuel Church Inavolu
9866777439

రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి
0863-999999

Santiduta ministries Mangalagiri
9110521321

Gnanandam Inavolu Church
8790878542

SriSarada Peetham Visakhapatnam
0891-2763332

యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం 9848129054

Design-Efliers & Letters Call Ram
9182147451

శ్రీ సహస్రా ఇండస్ట్రీస్ జ్యూట్ బాగ్స్ డి. విజయ దుర్గా
9912658899

పెళ్లి పందిరి

కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు, సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు
(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

జానీ మ్యారేజ్ లింక్స్
అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు సంప్రదించండి
విజయవాడ,
985394613

బొమ్మారెడ్డి మ్యారేజెస్
రెడ్డి కులం వారికీ మాత్రమే
విజయవాడజి
బొమ్మారెడ్డి వల్లభ్ రెడ్డి 9440159079

శ్రీ సహస్రా ఇండస్ట్రీస్
జ్యూట్ బాగ్స్
విజయవాడ
డి. విజయ దుర్గా 9912658899

ఇక వారానికి నాలుగే పనిరోజులు!

న్యూఢిల్లీ: కేంద్ర కార్మిక, ఉద్యోగిత మంత్రిత్వ శాఖ త్వరలోనే కార్మికులకు శుభవార్త చెప్పే అవకాశాలు కనబడుతున్నాయి. వారికోసం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తీసుకు రావడానికి దాదాపు రంగం సిద్ధమైంది. దీని ప్రకారం వారానికి నాలుగు పనిరోజులతో పాటు, వారంలో 48 పనిగంటలు మాత్రమే ఉండేలా ప్రతిపాదనలు తెచ్చినట్లు ఆశాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. దీని వలన కార్మికుల పనిలో నాణ్యత పెరుగుతోందని అన్నారు.

కాగా రోజుకు 12 గంటల పనితోపాటు, మూడురోజులు వేతనంతో కూడిన సెలవుల అంశాన్ని కార్మిక సంఘావారు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని దానిని కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. కంపెనీలలో సాధారణంగా వారానికి గరిష్టంగా 48 గంటల పనివేళలు ఉంటాయి. రోజుకు 8 గంటలుపనిచేస్తే, వారానికి 6 పని రోజులుగా ఉంటాయి. అయితే కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులతో రోజుకు 12 గంటల పనిని చేయించుకుంటే, వారానికి నాలుగు పనిదినాలు, మిగతామూడు రోజులు సెలవు రోజులుగా ఉంటాయని చంద్ర ఇంటర్వ్యూలో తెలిపారు.

నైపుణ్య శిక్షణ - ఉపాధి

రాజధాని వార్తలు, తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ (ఎ.ఎమ్.టి.జడ్) ఆధ్వర్యంలో పరిశ్రమ అనుకూలిత నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కార్యక్రమాన్ని (ఐ.సి.ఎస్.టి.పి) ప్రారంభిస్తున్నట్టు ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, ఎండి, సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్ తెలిపారు.

బయోమెడికల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజనీర్ విభాగంలో 25, బయో మెడికల్ మెయింటెనెన్స్ ఇంజనీర్ విభాగంలో 25 ఉద్యోగాలు ఉన్నాయి. ఆసక్తి ఉన్నవారు 07-02-2021 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 18004252422 నంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చని ఎపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ డి.వి రామకోటిరెడ్డి, జీఎం టెక్నికల్ భారతిరెడ్డి తెలిపారు.

1) బయోమెడికల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగం కోసం డిప్లొమా, బీటెక్ (ఈసీఈ, ఈఐఈ) చదివిన వారు అర్హులు. ఆసక్తి ఉన్నవారు ఈ రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/cSsTd736s2ixqqtE ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

2) బయో మెడికల్ మెయింటెనెన్స్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగం కోసం డిప్లొమా, బీటెక్ లో బయో మెడికల్ ఇంజనీరింగ్ లేదా ఇప్పటికే ఏదైనా కార్పొరేట్ ఆస్పత్రి లేదా మెడికల్ విభాగంలో పనిచేస్తున్నవారు అర్హులు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు https://forms.gle/zhkSXS4YYQZtTaZR ఈ లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అర్హులైన వారిని 3నెలలపాటు ఇచ్చే శిక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ (ఎ.ఎమ్.టి.జడ్) ఎంపిక చేస్తుంది. మూడు నెలల శిక్షణా కాలంలో కంపెనీ నిబంధనల ప్రకారం 10వేలు స్టయిఫండ్ గా ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ ఉద్యోగంలోకి తీసుకుంటుంది.

విద్యుత్ లైట్లు ఏర్పాటు

రాజధాని వార్తలు, మంగళగిరి: మంగళగిరి నుండి AIIMS కి వెళ్లే రోడ్డుకు ఎమ్మెల్యే ఆర్కే సూచనల మేరకు మున్సిపాలిటీ వారు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి, రోడ్డు మరమ్మత్తులు చేయటం జరిగినది. ఈ రోజు 13-02-2021, సాయంత్రం 6.30 గంటలకు AIIMS డైరెక్టర్ ముఖేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే ఆర్కే త్రిపాఠీ, మంగళగిరి మున్సిపల్ కమిషనర్ ప్రారంభోత్సవం చేయించారు.

RAJADHANIVARTALU.COM

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి

- విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి
- అమిత్‌షాకు వినతి పత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీలు
- అంతర్వేది రథం దగ్ధం ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలి
- దిశ చట్టాన్ని త్వరగా ఆమోదించాలి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వైఎస్సార్‌సీపీ ఎంపీల వినతిపత్రం
- పోలవరానికి నిధుల విడుదల తదితర అంశాలపై చర్చ

రాజధాని వార్తలు, న్యూఢిల్లీ: విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వైఎస్సార్‌సీపీ ఎంపీలు కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రం అందజేశారు. అంతర్వేదిలో రథం దగ్ధం ఘటనపై సీబీఐ విచారణ చేయించాలని, దిశ చట్టాన్ని త్వరగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్‌రెడ్డి, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంవీవీ సత్యనారాయణ, తలారి రంగయ్య, డాక్టర్ సత్యవతి, వంగా గీత, చింతా అనురాధ, జి.మాధవిలు శుక్రవారం పార్లమెంట్‌లోని హోం మంత్రి కార్యాలయంలో ఆయనతో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టుకు రావాల్సిన నిధుల విడుదల, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఏపీ భవన్‌లో పిల్లి సుభాష్‌చంద్రబోస్, వంగా గీత, ఎంవీవీ సత్యనారాయణలు మీడియాతో మాట్లాడారు.

ప్రైవేటీకరణ అంశాన్ని పక్కన పెట్టాలని కోరాం

'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాల్సిన అవసరం ఉందని హోంమంత్రికి చెప్పాం. ప్రధానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొని ప్రైవేటీకరణ అంశాన్ని పక్కన పెట్టాలని, ప్లాంట్‌ను లాభాల బాట పట్టించే విధంగా చర్యలు చేపట్టాలని కోరాం. దీనిపై అమిత్‌షా సానుకూలంగా స్పందించారు. ప్రధానితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతర్వేదిలో రథం దగ్ధం ఘటనపై సీబీఐ విచారణ చేపట్టే విషయమై త్వరలో నిర్ణయం వెలువరిస్తామన్నారు..' అని సుభాష్‌చంద్రబోస్ తెలిపారు.

ఉద్యోగుల ఆందోళన వివరించాం

'విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఉద్యోగులు, రాష్ట్ర ప్రజల ఆందోళన గురించి కేంద్ర హోం మంత్రికి వివరించాం. 32 మంది బలిదానం ఫలితంగా స్టీల్‌ప్లాంట్ ఏర్పడటం, అనేక మంది స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం గురించి తెలియజేశాం. వారి త్యాగాలను గుర్తించాలని కోరాం. కర్మాగారం నష్టాలకు కారణాలు చెప్పాం. లాభాల బాటలో నడిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించాం. స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్ల కేటాయింపు లేకపోవడం ఆయన దృష్టికి తెచ్చాం. రూ.23 వేల కోట్ల రుణాన్ని దీర్ఘకాలిక రుణంగా మార్చాలి లేదా ఈక్విటీగా మార్చాలని కోరాం..' అని ఎంవీవీ సత్యనారాయణ వెల్లడించారు.

'దిశ' దేశవ్యాప్తంగా ఉపయోగపడే చట్టం

'దిశ చట్టం దేశవ్యాప్తంగా ఉపయోగపడుతుంది. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా ఆమోదించాలని హోంమంత్రిని కోరాం. ఇందుకోసం ఐపీసీ, సీఆర్‌పీసీ సెక్షన్లలో అవసరమైన మార్పులు చేయాలి. తెలంగాణలో జరిగిన ఘటన నేపథ్యంలో మహిళల రక్షణ కోసం సీఎం జగన్ ఈ చట్టాన్ని తెచ్చారు. మహిళలపై దాడుల వంటి ఘటనలను వేగవంతంగా దర్యాప్తు చేసేందుకు ఈ చట్టం ఉపకరిస్తుంది. దిశ చట్టం అమలుకు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలను, ఇతర రాష్ట్రాలు ప్రశంసిస్తున్న విషయాన్ని కేంద్రం గమనించాలి. రాష్ట్రంలో సీఎం జగన్ అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు..' అని వంగా గీత తెలిపారు. తమ వినతులపై సానుకూలంగా స్పందించిన అమిత్‌షాకు ఎంపీలు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా వైఎస్సార్‌సీపీ ఎంపీలందరం పోరాడుతామని చెప్పారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ దీక్షలు ప్రారంభం

ఉక్కునగరం: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటంలో భాగంగా స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద శుక్రవారం కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. అప్పట్లో ఉక్కు ఉద్యమంలో పాల్గొన్న కొల్లు రామ్మోహన్ ఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, గంటా శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నన్నపనేని రాజకుమారి తదితరులు శిబిరం వద్దకు వచ్చి కార్మికులకు మద్దతు తెలిపారు.

Reachout to 1Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

భిన్నాభిప్రాయాలే కానీ విభేదాలు కావు - సజ్జల

- తెలంగాణలో పార్టీ వద్దని జగన్ సూచన
- భిన్నాభిప్రాయాలే కానీ విభేదాలు కావు

రాజధాని వార్తలు, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిల మంగళవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో తెలంగాణకు చెందిన కొందరు అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి దీనిపై స్పందించారు. షర్మిల నిర్ణయం ఆమె వ్యక్తిగతం అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కోట్లాది మంది ప్రజల అభిమానంతో పుట్టుకొచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ. పదేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారు. తెలంగాణ రాజకీయాలపై వైఎస్ జగన్ స్పష్టమైన వైఖరితో ఉన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలన్నదే ఆయన ఆలోచన. తెలంగాణలో పార్టీపై చాలాసార్లు చర్చ జరిగింది. ఏపీ ప్రయోజనాలు దెబ్బతింటాయని వైఎస్ జగన్ వద్దన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముద్దుల తనయ వైఎస్ షర్మిల. కోట్లాది మందికి షర్మిల పరిచయం. ప్రస్తుత పరిణామాలపై తప్పుడు భాష్యం వచ్చే అవకాశముంది" అన్నారు.

తెలంగాణలో పార్టీ వద్దని జగన్ సూచన

"వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావానికి ఒక ప్రత్యేక సందర్భం ఉంది. కోట్లాది మంది మీద అభిమానంతో వైఎస్ జగన్ నాడు ఓదార్పుయాత్ర చేశారు. దీన్ని ఓర్చుకోని కాంగ్రెస్ పార్టీ బయటకు పంపించే ప్రయత్నం చేసింది. మొదట వైఎస్ జగన్, విజయమ్మ కాంగ్రెస్‌ను వీడి వచ్చారు. ఆ తర్వాత వైఎస్‌ను అభిమానించే నాయకులు పార్టీలో చేరారు. గత మూడు నెలలుగా ఈ విషయంపై చర్చ జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ

తెలంగాణలో ఎందుకు ఉండకూడదు అన్న చర్చ వచ్చింది. అయితే ఆంధ్రప్రదేశే ముఖ్యమని.. తెలంగాణలో పార్టీ వద్దని సీఎం జగన్ సూచించారు. తెలంగాణలోకి వెళ్లాలన్న ఆలోచన పార్టీకి ఏ మాత్రం లేదు. తెలంగాణలో మరో పార్టీ ప్రారంభించాలన్నది షర్మిల ఆలోచనగా కనిపిస్తోంది. ఇవి భిన్నాభిప్రాయాలే కానీ విభేదాలు కావు"అన్నారు సజ్జల.

షర్మిల నిర్ణయం ఆమె వ్యక్తిగతం

"రాజకీయ సిద్ధాంతంపై భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. కానీ అన్నా చెల్లెళ్ల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. తెలంగాణలో పార్టీ వద్దు అని ఒక స్థిరమైన అభిప్రాయంతో సీఎం జగన్ ఉన్నారు. షర్మిల మాత్రం పాదయాత్ర చేసి, పార్టీ పెట్టాలన్నట్టు కనిపిస్తున్నారు. తండ్రి స్ఫూర్తితో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రాష్ట్రానికి జవాబుదారీ. షర్మిల తీసుకున్న నిర్ణయం ఆమె సొంత నిర్ణయం. తెలంగాణలో మరో పార్టీ పెట్టాలన్నది షర్మిల ఆలోచనగా కనిపిస్తోంది. తెలంగాణలో పార్టీ వద్దని సీఎం జగన్ సూచించారు. ఏపీకే కట్టుబడి ఉండాలన్నది సీఎం జగన్ నిశ్చితాభిప్రాయం" అని సజ్జల స్పష్టం చేశారు.

Rajadhani Vartalu encourages young writers, if you like send your stories/news at whatsapp 9440662699

6 మీటర్ల చీరని అందంగా మలిచే పనిలో బామ్మ ఉంటే..
60 ఏళ్ల జీవితాన్ని అందంగా ఎలా మలచుకోవాలి
అనే ఆలోచనలో ఉన్న భావి భారత యువ "శక్తి"...

కిరణ్‌కుమార్

మరోసారి పెళ్లి పీటలు ఎక్కనున్న దియా

రాజధాని వార్తలు, డెస్క్: ప్రముఖ నటి, బాలీవుడ్ బ్యూటీ దియా మిర్జా మరోసారి పెళ్లి పీటలు ఎక్కుబోతున్నారు. బాయ్‌ఫ్రెండ్‌గా ప్రచారంలో ఉన్న ముంబైకి చెందిన వ్యాపావేత్త వైభవ్ రేఖీతో ఫిబ్రవరి 15న(సోమవారం) దియా ఏడడుగులు వేయనున్నారు. కరోనా నేపథ్యంలో కేవలం కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రుల సమక్షలో వీరి వివాహ వేడుక జరగనుంది. కాగా గతేడాది నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే దియా ఇదివరకే నిర్మాత సాహిల్ సంఘాను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. 2011 నుంచి సహజీవనంలో ఉన్న వీరిద్దరూ 2014లో పెళ్లి చేసుకోగా కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల విడిపోయారు. 2019లో తమ అయిదేళ్ల వైవాహిక జీవితానికి స్వస్తి పలికారు

ఇక భర్తతో విడాకుల అనంతరం దియా వ్యాపారవేత్త అయిన వైభవ్ రేఖీతో ప్రేమలో ఉన్నట్లు గతేడాది గుసగుసలు వ్యాపించాయి. ఈ నేపథ్యంలో దియా-వైభవ్‌లు పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇక వీరి పెళ్లికి కూడా ఇరువురి కుటుంబాలు అంగీకారం తెలపడంతో పెళ్లికి సిద్ధమయ్యారు. కాగా దియా ప్రస్తుతం తెలుగులో 'వైల్డ్ డాగ్' మూవీలో నటిస్తున్నారు. చివరిగా ఆమె దర్శకుడు అనుభవ్ సిన్హా రూపొందించిన 'థప్పడ్'లో నటించారు. ఇందులో తాప్సీ లీడ్ రోల్ పోషించగా దియా సామాజిక కార్యకర్తగా, మహిళ సంఘ నాయకురాలి పాత్రలో కనిపించారు.

Reachout to 1Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

ఉన్నత విద్యకు కొత్త రూపు-సీఎం జగన్

- ప్రైవేటు వర్సిటీల్లో 35 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలో భర్తీ
- ఉన్నత విద్యపై సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ప్రైవేట్ వర్సిటీల చట్టం-2006కు సవరణలు
- ప్రపంచంలోని 200 అత్యుత్తమ విద్యా సంస్థలతో జాయింట్ సర్టిఫికేషన్ ఉంటేనే ప్రైవేట్ యూనివర్సిటీగా అనుమతి
- ఒకే యాజమాన్యం కింద ఎయిడెడ్ కాలేజీల నిర్వహణ
- ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో ఆంగ్ల మాధ్యమం
- పాఠ్య పుస్తకాలను ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో ముద్రించాలి
- యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది కొరత లేకుండా చర్యలు
- ఉద్యోగ నియామకాల్లో సిఫార్సులకు చోటు ఉండరాదు
- ఇప్పుడున్న కాలేజీలను ప్రైవేటు వర్సిటీలుగా మార్చాలంటే వాటికి అత్యుత్తమ ప్రమాణాలను అర్హతగా నిర్దేశించాలి. వాటికి ప్రపంచంలోని 200 అత్యుత్తమ విద్యా సంస్థలతో జాయింట్ సర్టిఫికేషన్ ఉండాలి. ఐదేళ్ల కాలం పాటు ఇది కొనసాగాలి. ఈ ప్రమాణాలను అందుకుంటేనే ప్రైవేటు యూనివర్సిటీగా అనుమతి ఇవ్వడానికి తగిన అర్హత ఉన్నట్లు పరిగణించాలి.

రాజధాని వార్తలు, అమరావతి: రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీల్లోని 35 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులకు కూడా ఆ నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టం-2006కు సవరణలు చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఉన్నత విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు.

ఏపీ ప్రయివేటు యూనివర్సిటీల చట్టం-2006 సవరణకు రూపొందించాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ప్రయివేటు యూనివర్సిటీల్లోని 35 శాతం సీట్లు ప్రభుత్వ కోటా కింద భర్తీ చేసే ప్రతిపాదనలపై పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రయివేటు యూనివర్సిటీలు స్థాపించే వారికి అత్యున్నత ప్రమాణాలను నిర్దేశించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోవిడ్%--%19 తర్వాత కేంద్ర ప్రభుత్వ అన్‌లాక్ ఉత్తర్వుల మేరకు దశల వారీగా కాలేజీల పునః ప్రారంభం, క్లాసుల నిర్వహణపై సమావేశంలో చర్చించారు. ఎయిడెడ్ కాలేజీల నిర్వహణ పూర్తిగా ఇటు ప్రభుత్వ యాజమాన్యంలో, లేక అటు ప్రయివేటు యాజమాన్యాల చేతిలో ఉండాలనే అభిప్రాయం వ్యక్తమైంది. ఎయిడెడ్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వమే నడుపుతుందని, లేని పక్షంలో ప్రైవేటు యాజమాన్యాలే నడుపుకొనేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమీక్షలో సీఎం వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

ఆంగ్ల మాధ్యమం వల్ల ఇబ్బందులు రాకుండా చర్యలు

ఇంజనీరింగ్, వైద్య కళాశాలల్లో మాదిరిగానే రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కాలేజీల్లో కూడా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలి. వెంటనే ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంగ్ల మాధ్యమానికి విద్యార్థులు సంసిద్ధులయ్యేలా ఆయా కోర్సులలో తగిన మార్పులు, చేర్పులు చేపట్టాలి. డిగ్రీ మొదటి ఏడాదిలోనే ఆయా కోర్సులలో ఇందుకు సంబంధించిన అంశాలను ప్రవేశపెట్టాలి.

11, 12 తరగతులలో (జూనియర్ కాలేజీల్లో) కూడా ఇంగ్లిష్ మాధ్యమం ప్రవేశ పెట్టాలి. ఒకేసారి ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టడం వల్ల ఇబ్బందులు రాకుండా పాఠ్య పుస్తకాలను ఇంగ్లిష్, తెలుగు మాధ్యమాల్లో ముద్రించాలి.

ప్రతి గ్రామానికీ అన్ లిమిటెడ్ ఇంటర్నెట్

ప్రతి గ్రామానికీ అన్ లిమిటెడ్ ఇంటర్నెట్‌ను తీసుకు వస్తున్నామని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. దీనివల్ల పట్టణ ప్రాంత విద్యార్థులతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులందరికీ ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు.

అమ్మ ఒడి, వసతి దీవెన పథకాల లబ్ధిదారులకు ఇచ్చే నగదుకు ఆప్షన్‌గా ల్యాప్‌టాప్‌లను సరసమైన ధరకు ఇచ్చేలా చూస్తున్నామని తెలిపారు. ఈ చర్యలు విద్యా రంగంలో, నైపుణ్య రంగంలో పెనుమార్పులను తీసుకు వస్తాయని పేర్కొన్నారు.

వర్సిటీల్లో బోధనా సిబ్బంది కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఉన్నత విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో సమీక్షిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

యూనివర్సిటీలలో నిర్వహించే ఉద్యోగ నియామకాల్లో సిఫార్సులకు చోటు ఉండరాదన్నారు. నియామకాలన్నీ పారదర్శకంగా జరగాలని చెప్పారు. యూనివర్శిటీల్లో అత్యున్నత స్థాయి నాణ్యతా ప్రమాణాలున్న బోధనా సిబ్బంది ఉండాలని స్పష్టం చేశారు.

ఆన్‌లైన్ లెర్నింగ్ కోసం ఇంటర్నెట్‌లేని వైపై ప్రోటోకాల్

రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ఆన్‌లైన్ లెర్నింగ్ కోసం ఇంటర్నెట్‌లేని వైపై ప్రోటోకాల్ ప్రాజెక్టును ఏర్పాటుచేసేందుకు ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. రిమోట్ డివైజ్ ద్వారా ఒకేసారి 500 మంది యూజర్లు కనెక్ట్ అయ్యేందుకు ఇందులో అవకాశముంటుంది. ఒక్కో రిమోట్ డివైజ్ పరిధి 100 మీటర్లు కాగా ల్యాప్ టాప్, ట్యాబ్, టీవీలతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. క్షణాల్లో డేటాను ట్రాన్స్‌ఫర్ చేయగలుగుతుందని అధికారులు వివరించారు.

ఇంటర్నెట్ సౌకర్యం వచ్చిన తర్వాతకూడా ఆ సదుపాయాన్ని వాడుకునేలా డివైజ్‌ల రూపకల్పన ఉందని సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సీఎం అంగీకారం తెలిపారు. కాగా సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com